BHARATH SAMACHAR DIGITAL

26, సెప్టెంబర్ 2025, శుక్రవారం

భారత్ సమాచార్

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: కలెక్టర్



**భారత్ సమాచార్.నెట్, నిర్మల్:** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బ్యాంకర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గురువారం నిర్వహించిన జిల్లా కన్సాలిడేటివ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రుణ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, అర్హులైన వారికి సకాలంలో రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతులు, వీధి వ్యాపారులు, విద్యార్థులకు రుణాలు ఇవ్వడంలో ఆలస్యం చేయవద్దని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, విస్తృత ప్రచారం ద్వారానే వాటిని అరికట్టవచ్చని అన్నారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, ఆర్‌బీఐ ఏజీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మరిన్ని కథనాలు

ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జయంతి

© 2025 Bharath Samachar